సంయుక్త పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా కాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

రిజి. No. 10/978 సంపాదకులు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd. No. H. 92

శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయకు మెగ్సేసే అవార్డు

మనీలా, ఆగస్టు 12

ఈ సంవత్సరం రామన్ మెగ్సేసే పురస్కారం శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ పొందినట్లు ప్రకటించారు. ఆమె భారత సహకార సంఘం సంస్థాపకురాలు. అధ్యక్షురాలు కూడా.

శరణార్థులలో, సహకార సంఘాల్లో రాజకీయ రంగంలో, నాటకరంగంలో, శ్రీమతి చట్టోపాధ్యాయ చేసిన కృషికి ఈ పురస్కారం ఇవ్వడం జరిగింది. పురస్కారపు విలువ 10 వేల అమెరికన్ డాలర్లు.

సంపుటి 19 సంచిక: 207 • • హైదరాబాదు శనివారం 13-8-1966 • • 4 పేజీలు 7 పైసలు

ప్రణాళిక లోటు బడ్జెటు విధానానికి స్వస్తిచెప్పాలని నిర్ణయం

రూపాయి మారకం విలువ తగ్గింపు పొరబాటు చర్యకాదు

లోకసభలో శ్రీ శచీన్ చౌదరి సమాధానం: ఆర్థికమంత్రిపై తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 12

లోటు బడ్జెటు లేకుండా, ఇకముందు ప్రణాళికలో కూడా లోటు ఆర్థిక విధానానికి సంపూర్ణ గా స్వస్తి చెప్పాలని భారత ప్రభుత్వం దృఢంగా నిశ్చయించుకున్నదని నేడు లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌదరి వెల్లడించారు.

పాలనా వ్యయాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి పొదుపుచేయడానికి కూడా కృషి జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ప్రణాళికలో లోటు ఆర్థిక విధానానికి చోటు వుండకూడదని, ఈ విషయాన్ని ప్రణాళిక సంఘం, ప్రణాళిక మంత్రి కూడా గమనించారని శ్రీ చౌదరి అన్నారు.

ఆర్థిక పరిస్థితిపై జరుగుతున్న చర్చకు శ్రీ శచీన్ చౌదరి సమాధానమిస్తూ రూపాయి మారకం విలువ తగ్గింపుచర్యను సమర్థించారు. ఈచర్య వల్ల దేశంతవగమ్యాన్ని చేరుకోవడానికి కఠిన మార్గంగుండా జయదీపంవలని ఉందని ఆయన హెచ్చరించారు.

ఆర్థికమంత్రి సమాధానం విన్న తరువాత సభ ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వ తీర్మానాన్ని ఆమోదించింది. తీర్మానానికి అనుకూలముగా 107 వోట్లు, వ్యతిరేకములుగా 20 వోట్లువచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ శ్రీ యస్. ఎం. జెర్జీ దేశ ఆర్థిక పరిస్థితి ప్రభుత్వం కార్యాత్మక సహకారాలని అడగ విస్తూ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఈ వ్యతిరేకత కోట్లాది ప్రజలను నిరుద్యోగానికి, ఆకలికి, దారిద్ర్యానికి గురిచేసినదని ఈ తీర్మానంలో ఉంది.

ఈ తీర్మానం 105 వోట్లు ప్రతికూలముగా, 16 వోట్లు అనుకూలముగా తోడిపోయింది.

ఆ తరువాత శ్రీ విశ్వనాథ పాండే మరొక తీర్మానం ప్రవేశపెడుతూ ధరల కంట్రోలుకు ప్రభుత్వం కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవాలని, పాలనా వ్యయాన్ని తగ్గించాలని కోరారు. ఈ తీర్మానాన్ని ఆర్థికమంత్రి అంగీకరించారు.

రూపాయి మారకం విలువ తగ్గింపు మూలముగా దేశం ఆర్థిక నాశనానికి గురి కాగలదన్న భయాన్ని తాను ఆమోదించజాలనని ఆర్థికమంత్రి విశ్వాసము వెలిబుచ్చారు.

రూపాయి మారకంవిలువ తగ్గింపు చర్య అంతగా ఉత్తమమైనదని తాను భావించకున్నా ఇది నిగ్గుదేటు చర్యగా తాత్కాలిక మాత్రం భావించనని శ్రీ చౌదరి స్పష్టీకరించారు.

తూ॥ గోదావరి జిల్లాలో ఎనిమిది సీట్లకు పోటీ

మితవాదవర్గ కమ్యూనిస్టుల నిర్ణయం

కాకినాడ, ఆగస్టు 12

సెప్టెంబరు ఒకటవతేదీన ఢిల్లీలో పార్లమెంటు భవనంముందు జరిగే ప్రదర్శనలో పాల్గొనుటకు తూర్పు గోదావరి జిల్లానుండి వందమంది వెళుతున్నట్లు జిల్లా కమ్యూనిస్టు పార్టీ (మితవాదవర్గం) ప్రకటించింది.

ఇటీవల జరిగిన జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ విషయం నిర్ణయించారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ, పి. యస్. పి; యస్. యస్. పి. లతో ఎన్నికల సర్దుబాట్లుచేసి కొమటుకుకూడ పిలు నిశ్చయించారు.

రామన్న జనరలు ఎన్నికలలో ఎనిమిది శాసనసభ స్థానాలకు పోటీచేయాలని కమిటీ నిర్ణయించింది.

వచ్చే శుక్రవారంనాడు రాజమండ్రిలో అధిక ధరలకు నిరసనగా ప్రదర్శనలు జరుపాలని కూడా కమిటీ నిశ్చయించింది.

జైలులో బీహార్ ప్రతిపక్ష నాయకుల నిరశన దీక్ష

పాట్నా, ఆగస్టు 12

"బీహార్ బంద్" సందర్భముగా గత ఆదివారము అరెస్టు చేసి పనిపూర్ జైలులో నిర్బంధించిన బీహార్ ప్రతిపక్ష కూటమికి చెందిన నలుగురు నాయకులు నిన్నటి నుండి నిరశనదీక్ష కొనసాగిస్తున్నారు.

నిరశనదీక్ష చేస్తున్న ఆ నలుగురు నాయకులు బీహార్ రాష్ట్ర యస్. యస్. పి అధ్యక్షులు, ఎం. ఎల్. ఏ, శ్రీరామానంద తివారి, మితవాద కమ్యూనిస్టు నాయకుడు, ఎం. ఎల్. ఏ. శ్రీ జగన్నాథ సర్కార్, అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ గణేశ్ శంకర్ విద్యార్థి, ఆర్. ఎస్. పి నాయకుడు శ్రీరామజతన్.

అతివాద కమ్యూనిస్టు పార్టీ

రానున్న ఎన్నికల్లో వంద పార్లమెంటరీ స్థానాలకు పోటీ

గోరఖపూర్, ఆగస్టు 12

వచ్చే జనరలు ఎన్నికలలో మూడు పార్లమెంటు స్థానాలకు భారత మితవాద కమ్యూనిస్టు పార్టీ పోటీ చేయగలదని ఈ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు తెలిపారు.

తాము బలియంగా ఉన్న అన్ని రాష్ట్రాలలో శాసనసభ స్థానాలకు తమ పార్టీ పోటీ చేయగలదని శ్రీ రాజేశ్వరరావు సూచించారు. కమ్యూనిస్టు పార్టీలోని రెండు వర్గాలలో పోరుపుండటంవల్ల విడాకులు వ్యక్తంచేస్తూ రానున్న జనరలు ఎన్నికలలో కనీస కార్యక్రమాన్ని రూపొందించుకొని ఇది సహకరించుకొనడము తగునన్నారు. కాంగ్రెసును అధికారం నుండి దింపలేకపోయినా దాని బలాన్ని యినా తగ్గించాలని వీరన్నారు.

శ్రీ ఉప్పలపాటి అంకయ్య కాలుభళ్ళం

ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు

హైదరాబాదు, ఆగస్టు 12

ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు శ్రీ ఉప్పలపాటి అంకయ్య ఈ ఉదయం నల్లకుంటలోని వారి నివాస గృహంలో గుండెపోటుతో మరణించారు. వారికవాన్ని తెనాలికి తీసుకపోయారు.

శ్రీ అంకయ్య వయస్సు 50 ఏళ్లు. హైదరాబాద్ ప్రభుత్వ సంగీత కళాశాలలో కర్ణాటక సంగీతంలో ఉపాధ్యాయులు.

గత రాత్రి కళాశాలలో జరిగిన గానకచ్చేరి వారయ్యారు. రాత్రి ఒంటిగంటకు లేచి స్నానగదికి వెళ్లుతూ గుండెపోటు వచ్చి మరణించారు.

శ్రీ అంకయ్య శిక్షణలో తయారైన సంగీత విద్వాంసులు. చాలా కాలం మంది సంగీత కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తున్నారు.

తెలిగ్రాఫ్ లైన్‌మెన్‌ల సమ్మె విస్తరింపు

కమ్యూనిస్టు మిగతా డివిజన్‌ల ఉద్యోగుల సానుభూతి సమ్మె

హైదరాబాద్, ఆగస్టు 12

ఆంధ్ర సర్కిల్ కుకలిగిన తెలంగాణ ప్రాంతపు టెలిగ్రాఫు లైన్‌మెన్ నేడు మూడోరోజుకూడా తమ సమ్మె కొనసాగించారు. ఈ సమ్మె ప్రస్తుతం ఇతర డివిజన్‌లకు కూడా విస్తరించినదని ఉద్యోగులసంఘం కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ ప్రకటించారు.

మొన్న సుల్కాజగిరిలో పోలీసులు లైన్ మెన్‌లపై దుర్జన్యము జరిపినందుకుగాను ఈ సమ్మె ప్రారంభించబడింది.

ఇక ఇప్పుడు విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం డివిజన్‌లకు చెందిన 600 మంది లైన్‌మెన్‌లు కూడా గత అర్ధరాత్రి నుండి సానుభూతిగా సమ్మె ప్రారంభించారని ఆయన తెల్లడించారు.

పి. ఇ. సి. ఎన్నికలు

"నిర్వహించవలసిన బాధ్యత పి.ఆర్.లోది మాత్రమే"

శ్రీ కె. రఘురామయ్య ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 12

ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఎన్నికలు నిర్వహించవలసిన బాధ్యత ప్రదేశ్ కిటర్నింగ్ ఆఫీసరుకే వుందని కేంద్ర సాంకేతికాభివృద్ధి మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడిక్కడ ఉద్ఘాటించారు.

శ్రీ రఘురామయ్య నేడు ఢిల్లీ నుండి రాగానే పత్రికా విలేకరులతో సంభాషిస్తూ, ఆగస్టు 18వ జరుగనున్న పి. సి. సి. సర్వసభ్యసమావేశంలో సర్వ బాధ్యతలున్న రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నికలు నిర్వహించాలని, ఆ వారు, ఆ ఎన్నికలలో ఎన్నికకు సంబంధించిన తేదీ సమయం నిర్ణయించడము కూడా వుందని ఆయనచెప్పారు.

ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పి. సి. సి ఉపాధ్యక్షులకు ఉత్తరం వ్రాశారో లేదో తమకు తెలియదని, తమవర్గం విషయంపై తమకు ప్రగాఢ విశ్వాసం వుందని తాము చేయదలచుకున్నదేదో చట్టబద్ధముగా, నిర్మాణాత్మకముగా చేస్తామని శ్రీ రఘురామయ్య వెల్లడించారు. రెండో వర్గం ఓటమి మైనప్పుడు యోగ్యమైన విధానంలో ఎందుకు అవలంబించరని శ్రీ రఘురామయ్య ప్రశ్నించారు.

శ్రీ రఘురామయ్య రేపు మద్రాసు వెళ్ళి ఎల్లుండి తిరిగి వరంగల్‌కి వస్తారు.

ప్రజాస్వామిక తక్షణలో మేధావుల పాత్ర

మచిలీపట్నం, ఆగస్టు 12

దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని, ప్రజాభిప్రాయాన్ని సక్రమమార్గంలో పెట్టుటకు మేధావులు కృషిచేయాలని ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్య అన్నారు. ప్రజాస్వామికం అంతమైతే, మేధావుల జీవితంకూడా అంతమౌతుంది కనుక, వారిరక్షకు పూనుకోవాలని సూచించారు.

మచిలీపట్నం రోటరీ క్లబ్ వారు ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ వీరీ విషయాన్ని చెప్పారు.

మలేషియా, ఇండోనేషియాల శాంతి ఒప్పందం

జకార్తా, ఆగస్టు 12

తాను అణదివేయదలచిన మలేషియాతో ఇండోనేషియా అఘటిత యుద్ధాన్ని విరమించింది.

రెండుదేశాలమధ్య సంబంధాలను దక్కించుకొనే ఒప్పందంమీద మలేషియా ఉప ప్రధాని తున్ అబ్దుల్ రజాక్, ఇండోనేషియా విదేశాంగ మంత్రి ఆదంమాలిక్ సంతకాలు చేశారు.

పాలకొల్లులో ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ ఆత్మహత్య

హైదరాబాదు, ఆగస్టు 12

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో ఒక ప్రొహిబిషన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టరు సర్కిల్ కార్యాలయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు నేడిక్కడ అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

అనుమతి ప్రమాదస్థితిలో ఏలూరు ప్రధాన కార్యాలయం ఆసుపత్రిలో చేర్చారు. ఆ తరువాత అక్కడే చనిపోయారు.

మూడు నెలలుగా తాను ఆత్మహత్యా ప్రయత్నం చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టరు తెలుపు ఉత్తరాలు కూడా ప్రాణి ఇట్లో పెట్టారని రిపోర్టు తెలుపుతున్నది.

విశ్వవిద్యాలయాలలో విద్యాపరిశోధన

న్యూఢిల్లీ, ఆగస్టు 12

"భారతీయ విశ్వవిద్యాలయాలలో విద్యా పరిశోధనలు" అన్న పేరుతో విద్యా పరిశోధన, శిక్షణ వ్యవహారాల జాతీయ మండలి ఒక పుస్తకాన్ని ప్రచురించింది.

భారతీయ విశ్వ విద్యాలయాలలో మాస్టర్సు డిగ్రీ పరీక్షకు హాజరౌతున్న అభ్యర్థులు. విద్యావిషయములో డాక్టరేట్ డిగ్రీ పొందటానికి కృషిచేస్తున్న అభ్యర్థులు, 1959 నుండి 1961వరకు 22 ఏళ్ళలో విద్యా సంబంధమైన వివిధ రంగాలలో 2141 పరిశోధనలు నిర్వహించినట్లు ఈ పుస్తకములో పేర్కొనబడింది.

ఏ విశ్వవిద్యాలయంలో పరిశోధన నిర్వహించబడిందో ఆ విషయం, పరిశోధనలు జరిపిన వ్యక్తి పేరు, పరిశోధన నిర్వహించబడిన సంవత్సరం, ఈవివరాలన్నికూడా ఈ పుస్తకంలో యివ్వబడినాయి.

కేరళ ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు హెచ్చింపు

త్రివేండ్రం, ఆగస్టు 12

కేరళ ప్రభుత్వం తన 2 5 లక్షల ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 55 నుండి 58 సంవత్సరాలకు పెంచింది. ఇంతకు క్రితం కేరళ ప్రభుత్వం డాక్టర్లు న్యాయాధికార్లు, ఉపాధ్యాయులు, సాంకేతికజ్ఞుల రిటైర్‌మెంట్ వయస్సు పరిమితిని పెంచింది. వీరందరి సంఖ్య లక్షా డెబ్బయి వేలుంటుంది.

ఈ నిర్ణయాలు జులై 15 వ తేదీ నుండి అమలులోనికి వస్తాయి.

బంగారముకంటోర్లు తొలగింపు పరిశీలన

శ్రీ శచీంద్రచౌదరి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

బంగారం కంట్రోలును తొలగించే అంశాన్ని ఒక ప్రత్యేక పరిశీలక సంఘం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని, ఆ సంఘం నివేదిక అందగానే, ఆ అంశాన్ని పార్లమెంటులో చర్చకు ప్రవేశపెట్టగలమని లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌదరి వెల్లడించారు.

ఉభయ సభలనుండి బంగారము కంట్రోలు తొలగింపు అంశంపై అనేక ప్రశ్నలు రాగా ఆర్థికమంత్రి పై ప్రకటనచేశారు.

చతుర్థ ప్రణాళికలో గ్రామాలకు కరెంటు

రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థల అధ్యక్షుల చర్చలు

కొత్తఢిల్లీ, ఆగస్టు 12

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వాల విద్యుచ్ఛక్తి అభివృద్ధిశాఖల కార్యదర్శుల సమావేశం న్యూఢిల్లీలో ఆగస్టు 12 వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగింది. బాల్గల పంచవర్ష ప్రణాళికలో చేర్చదగు గ్రామ విద్యుచ్ఛక్తి పథకాలను ఈ సమావేశంలో చర్చించారు. గ్రామ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి పథకాల నిర్వహణలో ఎదురౌతున్న సమస్యల పరిష్కార విషయం కూడా పరిశీలనకు రాగలదు. చతుర్థ ప్రణాళికా కాలంలో లక్ష గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కల్పించాలన్న కార్యక్రమాన్ని పాధించితీరాలని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి వ్యవహారాల మంత్రిత్వశాఖ పట్టుపట్టగా వున్నది. వ్యవసాయశాఖ గ్రామ పంచాయతీలు మొదలైన వివిధ శాఖలమధ్య ఇతోధిక సహకార సమన్వయాలు సాధనకు ఈ సమావేశం కొన్ని సూత్రాలను రూపొందించగలదు.

మలక్‌పేట్. టాంక్‌బండ్ స్థలాలు

స్వాధీనం చేసుకోకుండా కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం

ప్రతిపక్షనాయకులతీర్మానానికి కమిషనర్ శ్రీఅజిత్‌సింగ్ సమాధానం

హైదరాబాదు, ఆగస్టు 12

మలక్‌పేట్, టాంక్‌బండ్ వద్దనున్న కొన్నిస్థలాలను మున్సిపల్ కార్పొరేషన్ స్వాధీనంచేసుకోవడంలో నిర్లక్ష్యం వహించినదని 16 మంది నాయకులు ప్రవేశపెట్టినతీర్మానాన్ని నేటి, వత్యేక సమావేశంలో ఉపసంహరించుకొన్నారు.

నేటి కార్పొరేషన్ సమావేశానికి డిప్యూటీమేయర్ శ్రీ సయ్యద్‌రహ్మత్ అలీ అధ్యక్షతవహించారు.

కార్పొరేషన్ ఇంతకు పూర్వం పై స్థలాల స్వాధీనం గురించి తీసుకొన్న నిర్ణయాలను కార్పొరేషన్ అధికారులు అశ్రద్ధతో నిర్లక్ష్యం చేశారని ప్రతిపక్ష నాయకులతోబాటు కాంగ్రెస్ సభ్యులుకూడా విమర్శించడం నేటి సమావేశం ప్రత్యేకత.

ఈ విమర్శకు కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ సమాధానమిస్తూ కార్పొరేషన్ తీర్మానాలపట్ల కార్పొరేషన్ పాలనాయంత్రాంగానికి సంపూర్ణ గౌరవము ఉందని చెప్పారు.

మలక్‌పేటలోని స్థలాన్ని స్వాధీనం చేసుకోకుండా కార్పొరేషన్ తీర్మానం అడ్డువచ్చినదని ఇప్పుడు స్వాధీనంచేసుకోవాలని తీర్మానించినా, అధికారులు ఆ పనిని నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారని అయన అన్నారు.

టాంక్‌బండ్‌వద్ద 231 ఎకరాల స్థలాన్ని పూర్తిగా తీసుకోలేపోవడానికి కారణం తప్పనిసరైన నిధులు లేకపోవడమేనని, ఒకవేళ ఒకకోటి రూపాయలు మంజూరుచేసిన పక్షంలో తాము ఇప్పటికైనా ఆ మొత్తస్థలాన్ని స్వాధీనము చేసుకోగలమని కమిషనర్ హామీ ఇచ్చారు.

కమిషనర్ ప్రకటనను విన్నతర్వాత తీర్మానంపై చర్చను శ్రీ గోస్వామి విరమించారు.

జీపు ప్రమాదంలో ఇద్దరి మృతి

హైదరాబాదు, ఆగస్టు 12

కడప జిల్లా ప్రొద్దుటూరు దగ్గర లేగంపాడుకు జీపు గుద్దుకోగా ఇద్దరు మరణించారని అనుకు గాయపడినారని ఇక్కడ అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

డ్రైవరు కాడులోంచి దిగి పారిపోయాడని రిపోర్టు తెలుపుతున్నది.

నేడే చూడండి: నేడే చూడండి:



రాజలక్ష్మి ప్రొడక్షన్స్ సమర్పించు
విజయలక్ష్మి పిక్చర్స్
తిరుపతి 116
దర్శకత్వం: ఎం. మల్లికార్జునరావు
ప్రభాత్ - హైదరాబాద్ * మనోహర్ - సికింద్రాబాద్
ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11.00, 2.30, 6.00, 9.30
మరియు
రాజరాజేశ్వరి వరంగల్ | మోహన్ నిజామాబాద్ | చంద్రకాంత్ రాయ్‌చూర్
—యునైటెడ్ ఇండియా రిలీజ్:

12 వ సంయుక్త వారం

నిజాం నూంజేయ పిక్చర్స్ వారి

సంగీత లక్ష్మి

(తెలుగు)

తారా: ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, వాణిశ్రీ, కృష్ణం, జమున, ఎల్. విజయలక్ష్మి.

దర్శకత్వం: గిడుతూరి సూర్యం

సంగీతం: ఎస్. రాజేశ్వర్ రావు

రీగల్ సెలెక్ట్

సైఫాబాద్ (హైదరాబాద్) లో మాత్రమే

ఆటలు: 2-30, 6-00, 9-30

-ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

నేడు, రేపు, సోమవారం (ఆగస్టు 13, 14, 15)

ప్రతిరోజు ఉ॥ 11-00 గం.

ప్రత్యేక ఆటలు:

గణేశ్ పిక్చర్స్

రాఖీ (హిందీ)

అశోక్‌కుమార్, వహీదా రెహమాన్, ప్రదీప్‌కుమార్, మహమూద్.

రాజేశ్వర్-సికింద్రాబాద్

నేడు, రేపు, సోమవారం ఆగస్టు 13, 14, 15

రోజూ ఉ॥ 11 0 గం.

ప్రత్యేక మార్నింగ్ షో

యస్. ఎ. టి. వారి:

సీతారామకళ్యాణం

తా॥ యస్. టి. రామారావు, శాంతారావు, హరనాథ్, బి. సరోజాదేవి, గీతాంజలి, వైజయంతి రావు

సాగర్-హైదరాబాద్

9వ సంయుక్త వారం

ప్రణయక్రీడా వేళలు, వినోద కృత్యాలుగల చిత్రం.

శక్తి ఫిల్మ్స్

సావన్-కి-ఘటా

(తుస్సుకున్ కలర్)

తా॥ మనోజ్‌కుమార్, శర్మిలా టాగూర్, ముమ్‌తాజ్, ప్రాణ్.

నిర్మాత, దర్శకుడు: శక్తి సామంత

సంగీతం: ఓ. పి. నయ్యర్

లిబర్టీ ప్రకాశ్

హైదరాబాద్

మినర్వా-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

చాంద్రమాన పంచాంగము

అధిక శ్రావణ కృష్ణ ద్వాదశి రా॥ 8-8 త్రయోదశి రా॥ 12-59 ఉ॥ 10-4 మొ॥ 11-45 వరకు

వైష్ణవ ఏకాదశి

శాలివాహన శకము: 1888)

18-8-1966 శనివారము

గోల్కొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1966 ఆగస్టు 18 శనివారం

కలెక్టర్ల సమావేశము

ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ జిల్లాల కలెక్టర్ల సమావేశము హైదరాబాదు నగరములో జరిగినది. ఈ సమావేశమును ప్రారంభించుచు గవర్నర్ గారు చేసిన ప్రసంగము, సమావేశములో ముఖ్యమంత్రిగారు చేసిన ఉపన్యాసము పత్రికలలో ప్రకటితమైనవి. తమ ఉపన్యాసాలలో యీ ఉభయులు యీ నాడు మన దేశము యెదుర్కొనుచున్న వివిధ సమస్యలను ప్రస్తావించి వాని పరిష్కారములకు కలెక్టర్ల బాధ్యతలను వివరించినారు. మన దేశ పరిపాలనా సౌధానికి పునాదు వంటివారు కలెక్టర్లు- అందుచేత కలెక్టర్ల బాధ్యతా నిర్వహణమీద మన పరిపాలనా సమర్థత ఆధారపడియున్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

ఈ సంవత్సరము అనేక విధాల క్లిష్టమైనది. గడచిన సంవత్సరము మన రాష్ట్రములో వర్షాల పరిస్థితి తృప్తికరముగా నుండలేదు. అందుచేత పంటలు పూర్తిగా పండలేదు. ఈ సంవత్సరము గూడ వానలు చాల ఆలస్యముగా వచ్చినవి. రాయలసీమ, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో యిప్పటి వరకు సరిగా వానలు కురవలేదని తెలియుచున్నది. రాబోవు నాలుగైదు నెలలు మన రాష్ట్రమునకు ఆహార పరిస్థితిదృష్ట్యా కష్టమైన కాలమని చెప్పవచ్చును. అందుచేత కలెక్టర్లు ఆహార ధాన్యాల పంపిణీ విషయమై ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసి యున్నది. ఆహారముతో సంబంధము కలిగిన సమస్య ఎరువుల సరఫరా. మన రైతులకు అవసరమైన ఎరువులు సకాలములో అందునటుల మన కలెక్టర్లు తగిన యేర్పాటులు చేయవలసి యుండును. మన ఆహార ధాన్యాల ఉత్పత్తిని తగినంతగా పెంచుటకు ఎరువులు మిక్కిలి అవసరము. రైతుకు ఎరువుల సరఫరా సదుపాయమును ప్రభుత్వము కల్పించవలసియుండును. ముఖ్యమంత్రిగారు తమ ఉపన్యాసములో రైతులద్దకుండి వసూలు కావలసిన రెవెన్యూ తకావీ, బకాయాలు సుమారు పదునాలుగుకోట్లవరకు ఉన్నవని చెప్పినారు. గడచిన సంవత్సరము యీ సంవత్సరము, అతి వృష్టిబాధను దృష్టిలో నుంచుకున్నప్పుడు యీ బకాయాల వసూలులో కలెక్టర్లు తొందరపడక బీదరైతుల కష్టనష్టాలను దృష్టిలో నుంచుకొనవలసి యుండును. రైతు ఆర్థికముగా చితికిపోవుట దేశానికి యెంత మాత్రము శ్రేయస్కరముకాదు. పూర్తిగా వానలుపడక, జనావరిస్థితి గోచరించుచున్న ప్రాంతాలలోని ప్రజలకు ఆహారము అందుబాటులో నుంచుటకు, ఉపాధిని కల్పించుటకు సహాయకార్యక్రమాలను కలెక్టరు అమలుచేయవలసి యుండును. ఈ పనులన్నియును సమర్థవంతముగా జరుగవలసియుండును.

వివిధ జిల్లాల నుండి మాకు అందుచున్న వార్తల ప్రకారము వర్షములు, రూపాయ విలువ తగ్గింపు నెపముతో అవసర వస్తువుల ధరలను పెంచుచున్నటుల తెలియుచున్నది. ఈ ధరల పెరుగుదలను నివారించకలసి యుండును. లేకపోయినచో మన ఆర్థిక వ్యవస్థ చితికిపోవు ప్రమాదము కలదు. అందుచేత జిల్లా కలెక్టర్లు అక్రమదవ్యాపారవాసక్తులై ధరలను పెంచు వర్తకుల చర్యలను అరికట్టి అవసర వస్తువులు సరసమైన ధరలకు లభ్యమగుటకు యేర్పాటులు చేయవలసి యుండును. చీకటిబజారుతో పాటు నిరోధించవలసినవి అసాంఘిక శక్తుల దేశద్రోహక చర్యలు. జిల్లా కలెక్టర్లు యీ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసికొనవలసియుండును. దేశములోనున్న ప్రత్యేకశక్తులు దేశ ప్రయోజనానికు వ్యతిరేకముగా పనిచేయుచున్న సత్యము మన యీ సందర్భములో గమనించి, తగు యేర్పాటులు చేయవలసి యుండును.

త్వరలోనే వాలుగవ ప్రణాళిక కార్యక్రమాలు పారంభము కానున్నవి. పర్యవసానము మన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మన నాలుగవ ప్రణాళికలోని కార్యక్రమాలు పరిణామికకు సంబంధించని యితర కార్యక్రమాలు అత్యంత సమర్థవంతముగా, మిక్కిలి పొదుపుతో అమలు చేయవలసి యుండును. కొన్ని నెలలలో నాలుగవ సాధారణ యెన్నికలకు అవసరమయిన యేర్పాటులు పారంభము కావలసి యున్నవి. గడచిన యెన్నికలవలెనే యీ యెన్నికలు గూడ ప్రశాంతముగా, చక్కగా నిర్వహించవలసి యుండును. ఈ విధముగా యీ సంవత్సరము కలెక్టర్లు నెరవేర్చవలసిన బాధ్యతలు మిక్కిలి గురుతరమైయున్నవి. మన కలెక్టర్లు తమ కర్తవ్య నిర్వహణను దేశప్రయోజనానుగుణముగా, సమర్థవంతముగా జరుపగలరని ఆశించుచున్నాము.

శ్రీకాకుళంలో శ్రీ సంజీవరెడ్డి

వర్గబలం

అధికంగా వున్నట్లు వెల్లడి

విశాఖపట్టణం, ఆగస్టు 12

ఉభయగోదావరులలో శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలకు చెందిన పి. సి. సి. సభ్యులతో శ్రీ దర్శనాల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఎన్నికల కమిటికి సభ్యుని ఎన్నిక విషయంలో సంప్రదింపులు జరిపారు

శ్రీకాకుళం జిల్లాకు చెందిన పి. సి. సి. సభ్యుల్లో అధిక సంఖ్యాకులు తమ వర్గాన్నే బలపరుచున్నట్లు శ్రీ సంజీవరెడ్డి అనుయాయులు ప్రకటించారు.

మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మూకుమ్మడి సెలవు

బొంబాయి, ఆగస్టు 12

మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన బొంబాయి నగరంలోని క్లర్కులు, తరగతి ఉద్యోగులు 25 వేలమందికి పైగా నేడు మూకుమ్మడిగా సెలవు పెట్టినట్లు మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. డి. కర్ణిక్ ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

నేడు ప్రభుత్వోద్యోగులతో సమానముగా కార్యాలయ సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘం అదేశించిందని శ్రీ కర్ణిక్ చెప్పారు.

కాంగ్రెసు ఎన్నికల నిధికి అమున్చంద్ కంపెనీ విరాళం

లోకసభలో విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ శ్రీ హేతిబారువాల వాగ్వివాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 12

పబ్లిక్ అకౌంట్సు కమిటీ యాక్టివిటీ రిపోర్టులో ప్రస్తావించబడిన విషయం నేడు తీవ్ర లోకసభలో శివ వాగ్వివాదానికి దారితీసింది.

ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులొకరు అమున్చంద్ ప్యారీలాల్ కంపెనీవారు, కాంగ్రెసుకు, ముఖ్యంగా విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్‌కు పెద్దమొత్తం విరాళంగా ఇచ్చిన విషయంలో ఒక ప్రశ్న వేశారు.

శ్రీయుతులు హేమ్ భారువా, జి. జి. స్వెల్‌లు ఈ ఆరోపణలు చేశారు.

మంత్రి ఉప్పుమంత్రి శ్రీ స్వర్ణ సింగ్ వ్యక్తిగతంగా వచ్చిన ఈ ఆరోపణలు తీవ్రమైనవని, మరికొన్ని సభ్యులకు సమాధానం చెప్పేముందు శ్రీ సింగ్ ముందుకుతెచ్చిన సమాధానం చెప్పాలని డా॥ స్వెల్ సూచించారు.

1958 నుండి ఇప్పటివరకూ ఈ విషయంలో జరిగిన గాథ సంతతినీ విచారించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా అని శ్రీ భారువా ప్రశ్నించారు.

ఒక సందర్భములో మాట్లాడుతూ, ఆ విషయాలేవి తమకు తెలియవని శ్రీ స్వర్ణ్ సింగు చెప్పారు. విషయాలను విచారించుటకు ప్రభుత్వం సిద్ధముగా ఉన్నదని చెప్పారు.

చర్చలో స్పీకర్ శ్రీ హనుమంతయ్య గారు జోక్యం చేసుకుని, విచారణకు మంత్రి ఒప్పుకున్నారు. కమిటి విచారణ ముగిసేవరకూ వేచి ఉండడం మంచిదని సూచించారు.

సిద్దిపేట విద్యుచ్ఛక్తి కార్మికుల ప్రదర్శనం

సిద్దిపేట, ఆగస్టు 12

ప్రభుత్వం ఉద్యోగుల పొర్కెలు తీర్చుటలో చేస్తున్న జాప్యానికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు యొక్క సిద్దిపేట బ్రాంచి కార్మికులు శుక్రవారం నిరసన ప్రదర్శనం జరిపారు. ప్రదర్శనం తరువాత జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు ఖాదీరావు, ముస్తఫాఖాన్, భాజా హుస్సేన్, అబ్దుల్ గఫూర్, మల్లూ, పాండురంగం, కె. కె. అహమద్ దేవరాజ్ ప్రసంగించారు

తెల్మిగాపు లైన్‌మెన్ల సమ్మె కొనసాగింపు

సమ్మె విస్తరించే సూచన

హైదరాబాద్, ఆగస్టు 12

తెలంగాణ ప్రాంతపు తెల్మిగాపు లైన్‌మెన్‌లు మొత్తం 250 మంది మొన్న ప్రారంభించిన సమ్మెను నిన్న కూడా కొనసాగించారు. మొన్న మల్కాజిగిరివద్ద ముగ్గురు లైన్‌మెన్‌లను, ఇద్దరు కార్మికులను పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ కొట్టినందుకు నిరసనగా నిన్న అకస్మాత్తుగా సమ్మె ప్రారంభించారు

నిన్న పికెటింగు 60 పైగా తెల్మిగాపు లైన్‌మెన్లు, 50 తెల్మిగాపు కాంటాక్టు పనివాళ్ళుకూడా సమ్మెలో పాల్గొన్నారు.

ఈ సమ్మెకు పూర్తి మద్దతు 8వ తరగతి ఉద్యోగులు కూడా ఇచ్చారు. సమాచార నిరాకరణ ప్రాంతీయ అధ్యక్షులు శ్రీ డి. వి. రంగారావు అధ్యక్షతన ప్రారంభించబడింది. ఈ పద్ధతిద్వారా విద్యార్థులను ప్రాంతీయ దేశ, విదేశ, జాతులు క్లుప్తముగా గోడపత్రిక బ్లాక్ బోర్డుపై తెలియజేయబడును.

హిందీకర ప్రాంతాల హిందీ రచయితలకు

బహుమతులు

న్యూఢిల్లీ, ఆగస్టు 12

హిందీకర ప్రాంతాల పదిమంది హిందీ రచయితలకు ప్రభుత్వము ఒక్కొక్కరికి రు. 1500 చొప్పున బహుమతుల ఇచ్చింది.

ఈ రచయితల పేర్లు:- మోహన్ రాకేశ్ అంధేరే బంద్ కమ్రే. మహీపసింగు ఉపాధ్యాయ ఉల్లూ కి గోవింద మిశ్రాయ్ మిస్రికు సాహెబ్ కాకర్తా సిద్దేశ్వర్ హల్దార్ పవోలోవ్ డి పి. పట్నాయకు మేఘ ప్రకాశ్ రమేశ్ చౌధరి అరిగే పూడి సత్యగత్ శర్మ వాడక్కు మ్నార్ కర్ రేవమ్ కి గుడియా బాబా కాశీరెడ్డి జి. దగి కారా హరిశేషరావు మహాగామ్ ర్ ధూప్ చాపూమిస్ నిర్మల దేశ్ పాండే చింగులింగు.

హిందీకర ప్రాంతాలకు హిందీ రచయితల ప్రోత్సాహించ దానికి 1964 నుండి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది.

రైతులకు వ్యవసాయ పరికరాలు

హైదరాబాద్, ఆగస్టు 12

పశ్చిమగోదావరి జిల్లాలోని కన్నాపురం టౌనులో డిపోమండి పరిసర ప్రాంతాలలోని రైతులకు వ్యవసాయ పనిముట్లని కావలసిన కలప మార్కెట్టు ధరలకు యివ్వజానికి అటవీశాఖవారు ఏర్పాటుచేశారు పోలుకర, బాగిలి, పనికర, డొలుపు యింకా ఇండికి కావలసిన చేతిపరియు మారుజాతి అడవి యీడిపోలో వుంచబడ్డాయి. ఈ కలప కొనదలచుకొనువారు వి ఎల్. డబ్ల్యు పద్ద నుండి కాను ఫలానా గ్రామములో రైతునన్న విషయము సర్టిఫికేటుతీసుకొని కన్నాపురం డిపో ఆఫీసును కలువవలెను.

ఉచితహిందీ తరగతులు

సమావర్తనోత్సవము

నిజామాబాద్, ఆగస్టు 12

నేడు 7-8-66 మధ్యాహ్నము నిజామాబాదు అర్య సమాజభవనములో జిల్లా విద్యాశాఖాధికారి పుమారి కమలా లాపోలీ గారి అధ్యక్షతన హిందీ ప్రేమి మండలి ఎడమున నడుపబడు (దక్షిణ భారత హిందీ ప్రచారసభ పరిధిలో కొంగు) ఉచిత హిందీ తరగతుల సమావర్తనోత్సవము, ఉస్మానియా విశ్వవిద్యాలయ హిందీ శాఖాధ్యక్షులగు డా. రామకుమార వర్మ పాండ్యేగారి చే జరుపబడినది. వారు తమ ఉపన్యాసమున భారతీయ సంస్కృతిని. సత్యతను ఉగ్గడించుచూ విద్యార్థులు మంచి శీలములవలవరుకొనవలసినదనని ప్రబోధించి, పై మండలి చేయు హిందీ ప్రచారమును కొనియాడిరి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలగు ఎం॥ పెన్సు డిప్. ఓ. యల్. తరగతుల పారితోషికోత్సవము ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖాధ్యక్షులు డా. దివాకర్ల వేంకటావధానిగారిచే జరుపబడినది.

వారు హిందీ తెలుగు సంస్కృత భాషలందు సంపూర్ణ పాండిత్యము పొందుటకు ఇట్టి విద్యార్థులు ఇట్టి పుస్తకాలతో ప్రచారించిన ఈ మండలి అచిరకాలమునే మహోన్నత దశలందు ఉన్నత పట్టములను పొందుచు అరికి ఆదరముకాగలదని ఆకాంక్షించిరి. ప్రధానమున హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు శ్రీ దేవకుల నరసింహమూర్తిగారు అతిథులకు స్వాగతము చెప్పిరి. కార్యదర్శి కవేశ చదివిరి. ఈ సందర్భము ఉస్మానియా విశ్వవిద్యాలయ హిందీ రీడరు డా. రామకిషన్ పాండ్యేగారు దక్షిణభారతమందు జరిగిన హిందీ ప్రచారమును గురించి జాతీయ భాషను సంబంధించి వంతవరకు స్థిరమైన పద్ధతిని అవలంబించవలసి దని ప్రభుత్వమునకోరిరి.

సభాధ్యక్షత వహించిన కుమారి కమలా లాపోలీగారు జాతీయ భాషయగు హిందీతోపాటు ఇతర భాషలను కూడ నేర్చుకొనవలసినదని పలికిరి ఈ మండలి చేయు కార్యములకు విశ్వసించుచు రూ. 5/00 విరాళముగ నిచ్చిరి శ్రీ మన్నారామ్ గుప్తా గారు రూ. 101/00 విరాళ మొసంగిరి.

సంయుక్త కార్యదర్శి శ్రీ మహావీర్ జైన్‌గారు వందన సమర్పణచేసిరి. జాతీయ గీతాలాపనతో సంకరము సభముగిసినది.

ప్రముఖ బ్రిటిష్ వార్తాపత్రికలో ఉర్దూ వార్తలు

లండన్, ఆగస్టు 12

బ్రిటన్ రాష్ట్రంలో సాయంకాలము వెలువడే ప్రముఖ పత్రికలలో ఒకటైన "బర్మింగ్‌హామ్ ఈవెనింగ్ మెయిల్" ఇంగ్లీషు మిడ్లాండ్సులో స్థిరపడిన ఓవేలు యుల సౌకర్యానికి ఉర్దూలో వార్తల ప్రచురణ ప్రారంభించింది రోజూ యీ పత్రిక 5,00,000 ప్రతులు అమ్మకమవుతుంది.

ప్రతిరోజూ "న్యూస్ ఇన్ ఉర్దూ" అనే శీర్షికన ఒక శాలములో ఉర్దూ వార్తలను ప్రచురిస్తున్నది ఈ పత్రిక. మొదటిసారి ఆగస్టు 15న వెలువడినది.

భారతీయులకూ పాకిస్తానీలకూ అక్కడ కలిగించే వారి దేశం-గురించిన వార్తలను ప్రతివారమూ ఈ పత్రిక ప్రచురించుతుంది. బ్రిటన్‌లో స్థిరపడిన ఇతర భారతీయులూ, పాకిస్తానీలను గురించిన వార్తలు కూడా ఉంటవి. కమ సమస్యలను గురించిన సలహాలను వ్రాయవలసినదిగా పాఠకులను ఈ పత్రిక కోరుతుంది.

ఇంగ్లీష్ చదవడంరాని భారతీయులకూ, పాకిస్తానీలకూ ఈసౌకర్యము ఉపయోగపడుతుంది. బ్మింగ్‌హామ్‌లోనూ, పరిసరాలలోనూ 80,000 మంది భారతీయులూ, పాకిస్థానీలూ ఉన్నారు అంచనా.

వర్ధమానదేశాలలో బ్రిటిష్ సేవకులు పనిచేసే వ్యవధి

లండన్, ఆగస్టు 12

వర్ధమానదేశాలలో బ్రిటిష్ సేవకులు ఇప్పటికంటే ఎక్కువ కాలం ఉండి పనిచేయడానికి ఇతోధిక ప్రాముఖ్యమివ్వనున్నారు. సోమవారం శాసన్స్ సభలో విదేశీ ఆర్థిక సహాయ మంత్రి శ్రీ ఎ. ఇ. టామ్ ఈ సంగతి ప్రకటించారు.

సేవకులు వర్ధమానదేశాలలో ఇప్పటికంటే ఎక్కువకాలముండి పనిచేయాలనే విషయమై వారిని ఆయా దేశాలకు పంపే బ్రిటిష్ సహాయమధ్య అంగీకారం ఖరారయింది. 18 నెలలనుండి 20 నెలల వరకూ వర్ధమాన దేశాలలో బ్రిటిష్ సేవకులు పనిచేయవలసి ఉంటుంది ఇందుకు తగ్గట్లు సేవకుల శిక్షణ ఏర్పాట్లను మెరుగుపరచవలసి ఉంటుంది.

ఇట్లా ఎక్కువకాలం పనిచేసేందుకు వివిధంగా అమలు జరిగేటి తేలేవరకూ సేవకులసంఖ్యను ఎక్కువచేయరు సేవ చేయడానికి తెళ్ళేదుకు ఇప్పటివలెనే 1200-180 మంది పట్టభద్రులను తీసుకుంటారు.

ఆడియాటికి కోస్తా పట్టణాలలో కామరాజ్

నేడే వందేళ్ళని వయసం

డుర్బోయార్, ఆగస్టు 12

ఆడియాటిక్ సముద్రపుముత్యంలా పేరెన్నికగన్న డాట్మాటియన్ కోస్తాలోని ఈపట్టణంలో కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ తమ తూర్పు ఐరోపా మూడు దేశాల పర్యటన యొక్క చివరిరోజు విశ్రాంతి తీసుకున్నారు. మధ్యాహ్నభోజనం తర్వాత పట్టణం చూడటానికి బయలుదేరారు. పైరీయా ముఖ్యయుగపు సంస్కృతి చిహ్నమైన ఈపట్టణానికి వేలాది అమెరికన్ పర్యాటకులు యూరోపియన్ యాత్రికులు వస్తుంటారు. పాయంత్రం కామరాజ్ సోషలిస్టుఅలయన్స్ అధ్యక్షులు లాజర్ కొలిసెవ్‌స్కితో విచారిగించారు. నేడు పిరు లోమ్ మీదుగా కొంకాయికి బయలుదేరుతున్నారు,

ఎడింబరోలో 1970లో కామన్ వెల్తు ఆటల పోటీలు

లండన్, ఆగస్టు 12

1970 లో కామన్ వెల్తు ఆటలపోటీలు స్కాట్లాండు రాజధాని ఎడింబరోలో జరుగుతవి 1966 లో కామన్ వెల్తు ఆటల పోటీలు జరుగుతున్న జమైకా రాజధాని కింగ్‌స్టన్‌లో కామన్ వెల్తు గేమ్స్ ఫెడరేషన్ సమావేశములో యీ నిర్ణయం జరిగింది.

కామన్ వెల్తు ఆటలపోటీల నిర్వహణకు పౌండ్ 400,000 లభ్యతుందని అంచనా. ఒలింపిక్ ప్రమాణాలతో ఈ కొలమానంటి వాటిని నిర్మించవలసి ఉంటుంది. క్రీడల పోటీలకు మెడోబాంక్ స్టేడియమ్ సరిపోతుంది.

క్రీడాకారులనిజాపానికి విద్యార్థులని వసతిగృహాలనిత్యడానికి ఎడింబరో విశ్వవిద్యాలయం అంగీకరించినది.

పోటీలను చూచేందుకు వచ్చే ప్రేక్షకుల నివాస సౌకర్యమేమ తెద్దనమస్య జాలోదని భావించుకున్నారు. ఈపోటీలు జూలై 16 నుండి 25 వరకూ జరుగుతవి అనగా ఎడింబరో ఉత్సవాలకు మూడువారాలు ముందన్నమాట విదేశీయులకు ఆతిథ్యమివ్వడంలో ఎడింబరోకు చాలా అనుభవం ఉన్నది.

ప్రధానితో అజ్ఞాత నాగ ప్రతినిధుల సంప్రదింపులు

సంప్రదింపుల ఫలితాలు ఆశాజనకంగా ఉన్నట్లు ఉభయ పక్షాల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 12

భారత ప్రధాని, అజ్ఞాతనాగ ప్రతినిధుల సంప్రదింపులు నిన్నముగిశాయి. సంప్రదింపులు ఆశాజనకంగా ఉన్నట్లు తెలుస్తున్నారు.

మరొకసారి సమావేశం జరుపాలని ఉభయ పక్షాలు నిర్ణయించారు. తేదీలను తరువాత నిర్ణయిస్తారు.

సంప్రదింపుల వల్ల ఉభయ పక్షాలు అన్ని విషయాలమీదా అంగీకారానికి రాలేకపోయారు నాగాలాండ్, భారత దేశంలో భాగంగా ఉండాలా, లేదా లేక భారత ప్రత్యేక సార్వభౌమదైనా ఇవ్వాలా అన్న అంశం మీద ఉభయ పక్షాలూ మరింత సన్నిహితంగా వచ్చినట్లు తెలుస్తున్నది.

భారత ప్రధానికు అంగీకారమైన విధంగా వ్యవహరిస్తామని అజ్ఞాతనాగా ప్రతినిధులు హామీ ఇచ్చినట్లు ఈ విషయాన్ని భారత ప్రభుత్వం చక్కగా మనవం చేసినట్లు తెలియవస్తున్నది.

ఉభయ వర్గాలూ ఒకరి నొకరు బాగా అర్థంచేసుకొన్నారు కనుక తుది ఒప్పందం చేసుకొనుటకు వీలుగా సంప్రదింపులు కొనసాగించాలని నిశ్చయించారు.

మొరాపలీ కమిషన్ ఏర్పాటు

కేంద్రం నిర్ణయించినట్లు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 12

దాస్ కమిషన్ సూచనల ప్రకారం మొరాపలీ కమిషన్‌ను ఏర్పాటుచేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ కమిషన్ గుత్తాదారీ విధానపు పెరుగుదలను గమనిస్తూ ఉంటుంది.

ఈ కమిషన్ పనిచేయుటకు వీలుగా దాని అధికారాలను నిర్వచించే బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదిస్తారు.

విదేశీ సహాయం మీద ఆధారపడుటతగ్గించాలి

లోకసభలో పలువురి సూచన

కొత్తఢిల్లీ, ఆగస్టు 12

దేశ ఆర్థిక పరిస్థితుల మీద ప్రభుత్వము లోకసభలో ప్రవేశపెట్టిన తీర్మానము మీద జరిగిన చర్చ సందర్భంగా పలువురు సభ్యులు విదేశీ సహాయము మీద ఆధారపడే విధానానికి స్వస్తి చెప్పాలని సూచించారు.

పంచవర్ష ప్రణాళికలే మనము విదేశీ సహాయం మీద అధికంగా ఆధారపడేట్లు చేశాయని డి. యం. కె. సభ్యులొకరు విమర్శించారు.

ఎఱుకల మాంసము తినదగినదే

జపాను శాస్త్రజ్ఞుని ప్రకటన

టోక్యో, ఆగస్టు 12

ఎఱుకల మాంసంలోమాంసకృత్తులు అధికంగా వుంటాయన్న ఉత్తర ప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ జంగాసింగ్ వాదాన్ని జపాన్ పోషణాపోషణశాస్త్రజ్ఞులొకరు బలపరచారు.

ఎఱుకల మాంసాన్ని తినవచ్చునని ప్రకటించారు.

పాకిస్తాన్ సంపాదించిన 90 సాబ్రె జెట్ విమానాలు

ఎలా వచ్చాయో భారత ప్రభుత్వం ఆరా తీస్తున్నది

న్యూఢిల్లీ, ఆగస్టు 12

పశ్చిమ జర్మనీ ఇటీవల అమ్మివేసిన 90 ఎఫ్-86 సాబ్రె జెట్ విమానాలు పాకిస్తాన్‌కు యెలా అందజేయబడినదో వివిధ వార్తాసంస్థల సమాచారాన్ని కూడబెట్టుటకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

పశ్చిమజర్మనీ ప్రభుత్వ అంగీకార సమాచారాన్నిబట్టి ఇటీవలి విమానాల ఓవర్‌హాలుచేసే సౌకర్యాలు లేనందువల్ల పాకిస్తాన్‌కు అవి సమాచారాలు పంపబడినవి.

భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎస్. ఝా బర్మీసు జర్మనీ రాయబారి కౌంట్ వాన్ డి గాబ్లెంజ్‌తో ఈ అంశాన్ని చర్చించారు.

కామారెడ్డిలో స్వర్ణకారుల ప్రదర్శనము

కామారెడ్డి, ఆగస్టు 12

కామారెడ్డిలో ఆగస్టు 9 బంగారు కంఠాలు రద్దుకై కామారెడ్డి తాలూకాలోని 140 గ్రామాలను దిగువమూరు ఆరు వందల మంది స్వర్ణకారులు వేణుగోపాలస్వామి గుడిదగ్గర నుండి తమ ఉభయపక్షాల పట్టణములోని ముఖ్య వీధులలో ఊరేగింపు ప్రదర్శనలకు శ్రీ ఆర్. డి. ఓ. గారి కార్యాలయమునకు వెళ్ళి అక్కడ శ్రీ ఆర్. డి. ఓ. గారి మెమోరాండం సమర్పించిరి. ఆ తరువాత వెళ్ళి తహసీల్ దారుగారికి కూడా మెమోరాండం సమర్పించిరి. శ్రీ ఆర్. డి. ఓ. గారు మరియు తహసీల్ దారుగారు ఈ మెమోరాండము విషయమై పంపబడే ప్రభుత్వానికి తెలియజేయగలమని వాగ్దానము చేసిరి. ఆ తరువాత కామారెడ్డి క్లబ్బు మైదానంలో శ్రీ పి. కాలయ్య నిజామాబాదు జిల్లా బ్రాంచు వర్తక్లాస్ అధ్యక్షులుగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ ఎస్. బ్రహ్మం, శ్రీ డి. ఆర్. రామస్వామి మరియు శ్రీ కాలయ్యగారలు ఉపన్యసించారు. సంఘం కంటోలు రద్దు అయ్యేవరకూ సంఘర్షణ తప్పదు తగు దీక్ష వహించాలని బోధించిరి మరియు కేంద్ర ప్రభుత్వానికి తగు సహాయము చేయుటకు తీర్మానించవలయునని.

వేలం అమ్మకం

